
కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం పేరుతో ఉన్న వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

# బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి**

గజ్వేల్, అక్టోబర్ 29 : తెలంగాణలో మూడో సారి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్‌లో కలర్‌ల్యాబ్‌ను ఆయన ప్రారంభించి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం పేరుతో ఉన్న వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలో గజ్వేల్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దడంతోనే నేడు పట్టణంలో అన్ని రకాల వ్యాపారులకు అనువుగా మారిందన్నారు. గజ్వేల్ వ్యాపార కేంద్రంగా రానిస్తుండడంతో రాబోయే రోజుల్లో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం కేసీఆర్‌కు అన్నివర్గాల మద్దతు లభిస్తుండడంతో ప్రతిపక్ష నాయకులు బేజారు అవుతున్నారని తెలిపారు. కొద్ది రోజుల్లోనే పెద్ద ఎత్తున కేసీఆర్‌కు గ్రామాలకు గ్రామాలుగా మద్దతు వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీ రవీందర్, వైస్ చైర్మన్ జకీయొద్దీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ రంగారెడ్డి, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ వెంటే చిరువ్యాపారులు


గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుతున్న చిరువ్యాపారులు

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 29 : తామంతా సీఎం కేసీఆర్ వెంటే ఉంటామని గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని చిరువ్యాపారులు ఆదివారం ప్రకటించారు. అనంతరం గజ్వేల్‌లో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని కలిసి సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని, గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతో అందరికీ ఉపాధి లభిస్తున్నదన్నారు. ప్రజలంతా సీఎం కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నారని తెలిపారు. అందుకే మరోసారి కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వరలక్ష్మీకనకయ్య, శివఅర్చన పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 29 : నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి కోరారు. ఆదివారం మద్దూరు మండలం నర్సాయపల్లిలో కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమకు నచ్చిన వ్యక్తికే ఓటు వేసుకోవాలన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే ఆ వీడియోలు, ఫొటోలను ఎన్నికల సంఘం రూపొందించిన సీ-విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు షేక్ యూనూస్ అహ్మద్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.


మద్దూరు : నర్సాయపల్లిలో ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న సీఐ సత్యనారాయణరెడ్డి, కేంద్ర బలగాలు పోలీసులు

# సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ

జగదేవ్‌పూర్, అక్టోబర్ 29 : నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, సమన్వయకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కార్యకర్తలు ఇంటింటికీ తీసుకెళ్లాలని చెప్పారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు చేర వేయాలని మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చేపట్టనున్న పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. నెలరోజులు ప్రతి నాయకుడు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ అందరూ ఒకరినొకరు సమన్వయం చేసుకుంటూ కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. నవంబర్ 1న ఉదయం 7 గంటలకు కొండపోచమ్మ దేవాలయంలో సమన్వయకర్తలు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులంతా కలిసి పూజలు చేసిన అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించుకుందామని సూచించారు. ప్రతి నాయకుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, పార్టీ ప్రచారంలో పాల్గొనాలని చెప్పారు. సమావేశంలో ఎంపీపీ బాలేశంగౌడ్, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ రంగారెడ్డి, గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కవిత, సర్పంచులు యాదవరెడ్డి, శేఖర్‌గుప్తా, పిట్టల రాజు, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, మాజీ సర్పంచ్ కరుణాకర్, నాయకులు నాగరాజు, ఐలయ్య, శ్రీను, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కేసీఆర్ మూడోసారి సీఎం కావాలి

**గజ్వేల్ మహంకాళి ఆలయంలో ముడుపు కట్టిన మున్సిపల్ చైర్మన్**


గజ్వేల్ మహంకాళి ఆలయం వద్ద ముడుపు కడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 29 : కేసీఆర్ భారీ మెజార్టీతో గెలిచి మూడోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి ఆదివారం గజ్వేల్ మహంకాళి ఆలయంలో ముడుపు కట్టారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డితో కలిసి ఆయన గజ్వేల్ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్‌నే మళ్లీ సీఎంగా ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మొద్దని, పనిచేసే ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మీదుర్గాప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ ఆలోచన హర్షణీయం



వర్గల్, అక్టోబర్ 29 : రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీకి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. గతంలో ఏ ముఖ్యమంత్రికి కూడా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయాలనే ఆలోచన రాలేదు. సన్న బియ్యం పంపిణీతో ప్రజా పంపిణీ వ్యవస్థలో జరుగుతున్న అక్రమ మార్గానికి చెక్ పెట్టవచ్చు. పేదోడు, పెద్దోడు కూడా ఒకే రకమైన భోజనం చేస్తారు. మూడేండ్ల క్రితమే బీఆర్ఎస్ ప్రభుత్వం పన్నరకం వరి సాగు చేయాలని గ్రామాల్లో రైతులకు రైతుసమన్వయ కమిటీల ద్వారా సూచనలు చేసింది. దొడ్డురకం వరి సాగుతో పొరసరఫరాలో కూడా ఇబ్బందులు ఎదురయ్యాయి. సీఎం కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అందులో ప్రజా సంక్షేమం కొట్టొచ్చినట్లు కనబడుతున్నది. సీఎం కేసీఆర్ అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలతో పంజాబ్‌ను మించేవిధంగా ఉత్పత్తి జరిగి దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణ తెలంగాణ ఎదిగింది. రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు సన్నబియ్యంతో కడుపునిండా అన్నం పెట్టాలనే ఆలోచన హర్షణీయం. సీఎం కేసీఆర్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రజలు నమ్ముతున్నారు.

**- బానాపురం వెంకటేశ్, కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు**

# ఆర్థిక సాయం అందజేత

మర్కూక్, అక్టోబర్ 29 : మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన డేగల మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

చేర్యాల, అక్టోబర్ 29 : మాజీ మంత్రి నిమ్మ రాజిరెడ్డి స్మారకార్థం 10 రోజులుగా పట్టణంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. టోర్నమెంట్‌లో 20 జట్లు పోటీపడగా మొదటి బహుమతిని చేర్యాల స్పోర్ట్స్ క్లబ్ సాధించి రూ.20 వేల నగదు బహుమతి పొందింది. ద్వితీయ స్థానం సాధించిన ధూళిమిట్ట జట్టుకు రూ.10 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు కోసం నర్సింహులు, క్రీడాకారులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ రాజీవ్‌రెడ్డి

# జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్న సర్పంచ్



జాతీయ సేవా రత్న అవార్డు అందుకుంటున్న సర్పంచ్ స్వామిగౌడ్

కొమురవెల్లి, అక్టోబర్ 29 : మండలంలోని రసూలాబాద్ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని సాహిత్య అకాడమీ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యూత్ ఆర్గనైజేషన్‌లో 15 ఏండ్లు, సర్పంచ్‌గా 5 ఏండ్లు సేవ చేసిన స్వామిగౌడ్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ చైర్మన్ నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్నాడు. కార్యక్రమంలో నాయకులు ముక్కెర సంపత్, కుడికాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.